అంగ రంగ వైభవంగా శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలు



8 లో


దినపత్రిక

# సూర్య

www.suryaa.com



## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం | 18 | మే | 2024 | పేజీలు : 10




## డ్రైనేజీ నిర్మాణం కోసం అధికారుల తాత్కాలిక ఏర్పాటు



సూర్య వార్తకు స్పందన

8 లో



# ఇక ఎమ్మెల్సీ పోరు

- ఎమ్మెల్సీ సీటు ఎవరిదో
- పట్టభద్రుల స్థానం కోసం పోటా పోటీ
- సిట్టింగ్ స్థానం నిలబెట్టుకునేందుకు బీఆర్ఎస్ కసరత్తు
- కాంగ్రెస్ గెలుపు కోసం పావులు కదువుతున్న మంత్రులు
- సత్తా చాటాలనే ఉత్సహంతో బిజేపి

హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 17, మేజర్ న్యూస్: లోక సభ ఎన్నికలు ముగియగానే ఆయా పార్టీలు ఎమ్మెల్సీ ఎన్నిక పై దృష్టి సారించాయి. ఈ నెల చివరన జరిగే ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు సిద్ధమవుతున్నాయి. మూడు జిల్లాల నేతలతో మూడు పార్టీలు ముమ్మర కసరత్తు ప్రారంభించాయి. పట్టభద్రుల స్థానం పై పట్టుకోసం యత్నిస్తున్నాయి. లోక్‌సభ ఎన్నికల సమరం సమాప్తమైన ఎన్నికల మూడ్ మాత్రం పోలేదు. సమయం దగ్గర పడుతుండడంతో మిగతా 2లో..



సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులను

## నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయండి

రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కార్యదర్శి క్రిస్టియానా జెడ్ చొంగ్తో

కమిషనర్ ఆర్ వి. కర్ణన్, జాయింట్ కమీషనర్ వినయ్ కృష్ణారెడ్డి,

కలెక్టర్ పి. ప్రావీణ్యలతో కలసి

హాస్పిటల్ పనుల ప్రగతి పై అధికారులతో సమీక్ష

2 లో

ఏటూరు ఇసుక క్వారీలో

## నామమాత్రపు తనిఖీలు

అనుమతులు లేకుండా భారీ తవ్వకాలు

తనిఖీలకు వస్తున్నట్లు అధికారుల లీకులు...?

భారీ యంత్రాలు లేవని తప్పుడు నివేదికలు



2 లో



2 లో

## బాధితులకు బాసటగా నిలుస్తున్న భరోసా కేంద్రం

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

## సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయండి



వరంగల్ టౌన్, మే 17, మేజర్ న్యూస్: సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ పనుల్లో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కార్యదర్శి క్రిస్టియానా జెడ్ చొంగ్తో అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కార్యదర్శి క్రిస్టియానా జెడ్ చొంగ్తో ఆ శాఖ కమిషనర్, టిఎస్ఎంఐడిసి మేనేజింగ్ డైరెక్టర్ ఆర్ వి. కర్ణన్, జాయింట్ కమీషనర్ వినయ్ కృష్ణారెడ్డి, కలెక్టర్ పి. ప్రావీణ్య లతో కలసి వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనుల ప్రగతిని అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా నగరంలోని ఎం జి ఎం, ప్రభుత్వ కంటి ఆసుపత్రి, ప్రభుత్వ సికే ఎం ప్రసూతి ఆసుపత్రి, హన్మకొండ ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ టిబి ఆసుపత్రులలో ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న విభాగాలు, ఉప స్థితిలో ఉన్న ఈక్విప్మెంట్, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలోకి మార్పు చేసే విభాగాలు తదితర అంశాలను ఆయా ఆసుపత్రుల పర్యవేక్షకులతో వారు కూలంకషంగా చర్చించారు. ఈ సంద ర్భంగా కార్యదర్శి క్రిస్టియానా జెడ్ చొంగ్తో అధికారులతో కలిసి కొనసాగుతు న్న వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్ధవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. అనంతరం వారు ఎం జి ఎం ఆసుపత్రి లోని క్యాజువాలిటీ, పిడియాట్రిక్ విభా గాలను, కె ఎం సి లోని పి ఎం ఎస్ ఎస్ వై ఆసుపత్రి క్యాథ్ ల్యాబ్, డయాలి సిస్ విభాగాలను సందర్శించి ఎక్విప్మెంట్, అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఈ నాగేంద్ర, ఈఈ జితేందర్ రెడ్డి టిఎస్ఎంఐడిసి ఎస్ ఈ దేవేందర్, ఎం జి ఎం, ప్రభుత్వ కంటి ఆసుపత్రి, ప్రభుత్వ సికే ఎం ప్రసూతి ఆసుపత్రి, హన్మకొండ ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ టిబి ఆసుపత్రుల పర్యవేక్షకులు చంద్రశేఖర్, నిర్మల, విజయలక్ష్మి, శ్రవణ్, గిరిధర్, సికేఎం ప్రిన్సిపల్ మోహన్ దాస్, వైస్ ప్రిన్సిపల్ రాం కుమార్ రెడ్డి, ఎల్ అండ్ టి అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు బాసటగా నిలుస్తున్న భరోసా కేంద్రం

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

హనుమకొండ జిల్లా ప్రతినిధి, మే 17 , మేజర్ న్యూస్: వరంగల్ పోలీస్ కమిషనరేట్ భరోసా కేంద్రం లైంగిక దాడులకు గురైన బాధితులను అక్కున చేర్చుకోని వారికి అండగా నిలుస్తోందని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోదైన లైంగిక దాడుల కేసుల్లో బాధితులు వైద్య, వసతి, ఆర్థిక, న్యాయపరంగా సహకారం అందిస్తున్న భరోసా కేంద్రంలో ఈ కేసుల్లోని నిందితులకు శిక్షలు పడేవిధంగా భరోసా కేంద్రం అధికారులు, సిబ్బంది పనితీరును అభినందిస్తూ తెలంగాణ మహిళా భద్రత విభాగం అడిషినల్ డైరక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ షీకాగోయెల్ జారీచేసిన ప్రశంస పత్రాలను వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా భరోసా కేంద్రం అధికారులు, సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముందుగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ భరోసా కేంద్రం సిబ్బందిని అభినందిస్తూ లైంగిక దాడులకు పాల్పడిన నిందితులకు శిక్షలు పడటంలో భరోసా కేంద్రం సిబ్బంది పనితీరు అభినందనీయమని, ఈ కేంద్రం సిబ్బంది ఇప్పటి వరకు 24కేసుల్లో బాధితులకు బాసటగా నిలవడంతో పాటు నిందితులకు కోర్టు శిక్షలు విధించడంలో కీలకంగా నిలిచారని తెలిపారు. అలాగే 335 బాధితులకు మొత్తం కలిపి ఒక కోటి ఇరువై లక్షల రూపాయలను పరిహారం క్రింద అందజేయడంతో పాటు మరో ఎనిమిది మందికి మొత్తం 14 లక్షల16 వేల రూపాయలను పరిహారాన్ని జిల్లా లీగల్ సర్వీస్ అథారీటి అందజేశారని పోలీస్ కమిషనర్ తెలిపారు. ప్రశంస పత్రాలు అందుకున్న వారిలో భరోసా కేంద్రం ఇన్స్పెక్టర్ సువర్ణ, ఎస్.ఐ శ్రావణి సిబ్బంది నీరజ, నవ్య, సాగరిక, సుమలత,రజిత,పవిత్ర, మౌనిక లు ఉన్నారు.

# ఇక ఎమ్మెల్సీ పోరు

మొదటి పేజీ తరువాయి..

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ప్రచారం ఊపందుకుంది బీఆర్ఎస్, బిజేపి అభ్యర్థులు ఉమ్మడి జిల్లా వాసులు కావడంతో పోటీ రసవత్తరంగా మారిందనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. అయితే వరంగల్- నల్లగొండ-ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గానికి జరగనున్న ఉప ఎన్నికల్లో 52 మంది అభ్యర్థులు బరిలో నిలవగా ప్రధాన పోటీ మాత్రం బీఆర్ఎస్ , కాంగ్రెస్, బిజేపిల మధ్యే ఉండనుంది. ఇప్పటికే నామినేషన్ల ఉప సంహరణ పూర్తయ్యాక బరిలో ఉన్న అభ్యర్థులను ప్రకటించారు. పోటీలో 52 మంది అభ్యర్థులు ఉన్నారు. పెద్ద సంఖ్యలో అభ్యర్థులు పోటీలో ఉన్నందున పోలింగ్ రోజున జంబో బ్యాలెట్ బాక్సులు ఉపయోగించ నున్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ ఈనెల 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఓటింగ్ నిర్వహించి, జూన్ 5న ఓట్లు లెక్కిస్తారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఓట్ల సాధనకు అభ్యర్థులు వ్యూహా రచనలు చేస్తున్నారు.

### 4లక్ష 61వేల 806 మంది ఓటర్లు...

మొత్తం 4లక్షల 61 వేల 806 మంది ఓటర్లు ఉన్నట్లు తేల్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ లో భాగంగా ఎన్నికల కమిషన్ ఇప్పటికే ఓటరు జాబితా సిద్ధం చేసింది. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభానికి పది రోజుల ముందుగానే ఓటర్ల లెక్క తేల్చింది.

నల్లగొండ, ఖమ్మం, వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పరిధిలోకి వచ్చే నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి, భువనగిరి, ఖమ్మం, భద్రాద్రి , జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ , జనగామ , సిద్దపేట అసెంబ్లీ నియోజకవర్గా పరిధిలో మొత్తం 4,61,806 మంది ఓటర్లు ఉన్నట్లు తేల్చింది. వా రు ఈనెల 27వ తేదిన జరిగే పోలింగ్లో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందు కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

### పల్లా రాజీనామాతో...

పల్లా రాజీనామాతో ఉప ఎన్నిక అనివార్యమైంది. వరంగల్, నల్లగొండ, ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గానికి 2021 లో ఎన్నిక జరగగా బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి విజయం సాధించారు. అయితే గత ఏడాది డిసెంబర్ లో ఆయన జనగామ ఎమ్మెల్యేగా గెలుపొందడంతో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. దీంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఎన్నికల్లో బీఆర్ఎస్ నుండి ఏనుగుల రాకేష్ రెడ్డి, కాంగ్రెస్ నుండి చింతపండు నవీన్, బిజేపి నుండి గుజ్జుల ప్రమేందర్ రెడ్డిలు ప్రధాన పార్టీల నుండి పోటీ చేస్తున్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ సిట్టింగ్ స్థానాన్ని గెలిచి పట్టు నిరూపించుకోవాలనే పట్టుదలతో బీఆర్ఎస్ ఉంది. ఈ సారి కూడా గెలుస్తామనే నమ్మకం నేతల్లో వ్యక్తం అవుతుంది. సిట్టింగ్ స్థానం కావడం , కేసీఆర్ చరిష్మా బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపునకు దోహదపడుతుందనే భావనతో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఏనుగుల రాకేష్ రెడ్డి ని బరిలోకి దిపింది. ఆయన గ్రాడ్యుయేట్లను కలుస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపును బీఆర్ఎస్ ప్రతిష్టాత్మకంగా తీసుకోగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మూడు జిల్లా ల నేతలతో హైదరాబాద్ లో భేటి అయ్యారు. సమావేశానికి ముఖ్యనేతలు హాజరైన్నారు. ఈ మేరకు ఎన్నికలో అనుసరించాల్సిన వ్యూహాల పై చర్చించిన కేటీఆర్ దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ పార్టీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ నుఅభ్యర్థిగా ప్రకటించింది. కాంగ్రెస్ అభ్యర్థి మల్లన్నకు ఎక్కువ ఓట్లు పోలయ్యేలా చూసేందుకు మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు దృష్టి సారించారు. బిజేపి ఈ ఎన్నికలో సత్తా చాటాలనే ఉత్సాహంతో ఉంది. పార్టీ తరుపున రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, బరిలో ఉన్నారు. విద్యావంతులైన ఓటర్లు తమ కు ఓటు వేస్తారని ఆ పార్టీ భావిస్తోంది. ఎన్నికలో మోడీ చరిష్మాను ఉపయోగించుకుని గట్టెక్కాలనే ప్రయత్నాలలో ఉంది. దీంతో గెలుపు ధ్యేయంగా అభ్యర్థులతో పాటు ముఖ్యనేతలు ప్రచారం పై దృష్టి సారించారు.

# ఏటూరు ఇసుక క్వారీలో నామమాత్రపు తనిఖీలు

కన్నాయిగూడెం, మే17(మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని ఏటూరు గ్రామంలో పట్టా ల్యాండ్స్ పేరిట పూర్తి స్థాయి అనుమతులు రాకుండా భారీ యంత్రాలతో 10నుంచి 20మీటర్ల వరకు తవ్వకాలు జరిపినట్లు జగమెరిగిన సత్యం.పలు దినపత్రికల్లో వచ్చిన కథనాలతో మండల రెవిన్యూ అధికారులు నామమాత్రపు తనిఖీలు చేసి ఇసుకబకాసురులపై సవతితల్లి ప్రేమ చూపించునట్లు మండల వ్యాప్తంగా వాదనలు బలంగా వినిపిస్తున్నాయి.అసలు ఏటూరు క్వారీలో భారీ వాహనాలు లేవని జిల్లా అధికారులకి తప్పుడు నివేదికలు ఇచ్చినట్లు సమాచారం. క్వారీకి సమీపంలోనే భారీ యంత్రాలను దాచిపెట్టడం జరిగిందని పలువురు బహాటంగానే మాట్లాడుతున్నారు. ఇప్పటికయినా మండల రెవిన్యూ అధికారులు తమ నిజాయితీని నిరూపించుకుని సంబంధిత క్వారీ నిర్వాహకులకు అనుమతులు రద్దు చేసి వాహనాలను సీజ్ చేయాలని ఏటూరు, సింగారం గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు .టీఎస్ఎండీసీ నుంచి పూర్తి స్థాయి అనుమతులు రాకుండానే ఇసుక కాంట్రాక్టర్ అధికార పార్టీ నాయకుల అండదండలతో రెచ్చిపోయి తవ్వకాలు చేసినట్లు సమాచారం. ఇసుక మేటలు తీసేసి వ్యవసాయం చేసుకుంటామని కన్నాయిగూడెం మండలంలోని ఏటూరు గ్రామపంచాయతీ పరిధిలో రైతుల పేరిట దరఖాస్తులు చేసుకుంటున్నారు.పట్టా భూముల్లో ఇసుక తరలించడానికి ప్రభుత్వం 38జీఓ నెంబర్ ద్వారా గైడ్ లైన్స్ జారీ చేసింది. తమ పొలాల్లో ఇసుక మేటలు వేసిందని రైతులు స్థానిక



తహసీల్దారుకు పట్టా పాస్ బుక్ లను జత చేసి దరఖాస్తు చేసుకోవాలి.రెవిన్యూ సిబ్బంది ఫీల్ విజిట్ చేసి మైనింగ్, గ్రౌండ్ వాటర్,ఇరిగేషన్,రెవిన్యూ



అధికారులు జాయింట్ సర్వే చేసి ఇసుక మేటల క్వాంటిటీని బట్టి ఎన్ని క్యూబిక్ మీటర్ల ఇసుక తొలగించాలన్నది నిర్ణయిస్తారు.సర్వే రిపోర్ట్ ఆధారంగా జిల్లా కలెక్టర్ అనుమతులు ఇస్తారు.ఈ పక్రియ అంతా రైతుల పేరిట ఇసుక వ్యాపారులే నడిపిస్తారు.ఆయా శాఖల అధికారులను ప్రసన్నం చేసుకుని అనుమతులు పొందుతారు.ఒక్కొక్కరు ఎకరం నుంచి 20 ఎకరాల వరకు అనుమతులు తెచ్చుకుంటున్నారు.అనుమతులు తీసుకున్న టీఎస్ఎండీసీ రూల్స్ ప్రకారం ఇసుక అమ్మకాలు చేయాలి..పట్టా భూములపేర అనుమతులు తీసుకున్నవారు నది నుంచే ఇసుకను తరలించుకెళ్తున్నారు. ఇందుకు ఇసుక వ్యాపారులు రెవిన్యూ రికార్డుల్లో ఉన్న లోపాలను వాడుకుంటున్నారు.నకిలీ అడంగల్స్ తయారు చేసి జాయింట్ సర్వే సమయంలో అధికారులకు ముడుపులు ఇచ్చి ఇసుక నిల్వాలు ఎక్కువ ఉన్నట్లు రిపోర్టు వచ్చేలా మేనేజ్ చేస్తున్నారు.

# వాసవి కన్యకాపరమేశ్వరి జయంతి వేడుకలు



తొర్రూరు మే 17. మేజర్ న్యూస్ ( సూర్య ) : తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో క్రోధి నామ సంవత్సర వైశాఖ శుద్ధ తదియ ది 18 05. 2024 శనివారం ఉదయం నుండి వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవ వేడుకలు నిర్వహించడం జరుగుతుంది.. కావున భక్తులు అందరూ సకాలంలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరుచున్నాము. ఉదయం 9 గంటలకు అమ్మవారి అభిషేకము అమ్మవారి జీవిత చరిత్ర పారాయణము జరుగును. 10 గంటలకు సామూహిక కుంకుమార్చన జరుగును. మధ్యాహ్నం ఒంటిగంటకు మహా అన్నదాన కార్యక్రమం జరుగును. సాయంత్రం ఐదు గంటలకు అమ్మవారికి ఒడిబియ్యం పోయు కార్యక్రమం జరుగును సోదర సోదరీమణులు అందరూ కార్యక్రమంలో పాల్గొనగలరు. సాయంత్రం 6 గంటలకు అమ్మవారి శోభాయాత్ర పట్టణంలో జరుగును. సమస్త సోదర సోదరీమణులు కార్యక్రమంలో పాల్గొనగలరని, దేవస్థాన కమిటీ, పట్టణ మండల ఆర్యవైశ్య సంఘం కమిటీ, వాసవి క్లబ్ తొర్రూర్ కమిటీ, మరియు అనుబంధ సంఘాల సభ్యులు అందరూ పాల్గొని వాసవి మాత కృపకు పాత్రులు కాగలరని కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి దీవెనలు పొందగలరని అన్ని కమిటీల ప్రతినిధులు కోరనైనది. తొర్రూర్ పట్టణ మండల గ్రామాల ఆర్యవైశ్య సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి జయంతి ఉత్సవాలను జయప్రదం చేయగలరని కోరనైనది. శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి దేవాలయం (శివాలయం), స్వామి వివేకానంద వేదిక.


అమ్మ వారి ప్రార్థన
శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి జయంతి వేడుకలు

# గీత కార్మికుడికి పరామర్శ

**పెండింగ్ ఎక్స్ గ్రేషియాను వెంటనే ప్రభుత్వం చెల్లించాలి**

**మోకుదెబ్బ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్**



చెన్నారావుపేట మే 17 (సూర్య మేజర్ న్యూస్): గత ఆరు నెలలుగా గీత కార్మికులకు పెండింగ్ లో ఉన్న ఎక్స్ గ్రేషియాను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. చెన్నరావుపేట మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుంచి పడి తీవ్రంగా గాయపడిన గీత కార్మికుడు మండ అంజయ్యగౌడ్ (అంజి) ను శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ కల్లు గీత వృత్తి ప్రమాదకరమైనదని తెలిసినా కూడా పొట్ట కూటి కోసం గీత కార్మికులు తమ గీత వృత్తిని నిర్వహిస్తున్నారన్నారు. గీత కార్మికులకు మోపెడ్ లు, సేఫ్టీ మోకులు ఇస్తామని ఎన్నికల ముందు ప్రకటించి ఎన్నికలయ్యాక పాలకులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కల్లు గీత కార్పొరేషన్ కు చైర్మన్, పాలక వర్గాన్ని ప్రభుత్వం నేటికీ ప్రకటించక పోవడం శోచనీయమన్నారు. తాటి చెట్టు పై నుంచి పడి గాయపడిన, చనిపోయిన గీత కార్మికులకు బీసీ కార్పొరేషన్, ఆబ్కారి శాఖ నుండి చెల్లించాల్సిన ఎక్స్ గ్రేషియా, హాస్పిటల్ ఖర్చులు ఆరు నెలలుగా ప్రభుత్వం చెల్లించ లేదని ఇప్పటికైనా పెండింగ్ ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఆరెల్లి శ్రీనివాస్ గౌడ్, దుగ్గొండి మండల అధ్యక్షులు తడుక కొమురయ్య గౌడ్, ఉప్పర పల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ కాసాని రమేష్, కాసాని బాబు, మండ ప్రశాంత్ గౌడ్, మధు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే దొంతి

చెన్నారావుపేట మే 17 (సూర్య మేజర్ న్యూస్): ఆంధ్ర ప్రదేశ్ ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆవిష్కరించారు. మండలంలోని తిమ్మరాయిని పహాడ్ గ్రామంలో శతవత్సర గ్రామావిర్భావ జూబ్లీ వేడుకలను పురస్కరించుకొని కన్యాధార సుబ్బారావు మాస్టారు జ్ఞాపకార్థం అతని మనుమడు కన్యాధార బాలరాజీవ్ చౌదరి ఏర్పాటుచేసిన స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆయన శుక్రవారం ఆవిష్కరించారు. తాత సుబ్బారావు మాస్టారుకు అభిమానుడైన స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆయన కోరిక మేరకు మనుమడు బాలరాజు చౌదరి ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కన్యాధార అనిల్ కుమార్ కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి ఆర్థిక సహాయం



గీసుగొండ మే17మేజర్ న్యూస్ (సూర్య) మండలంలోని మను గొండ గ్రామానికి చెందిన మండ లక్ష్మీనారాయణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ నాయకులు,ప్రజా సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అల్లం మర్రెడ్డి ద్వారా అందచే శారు. కార్యక్రమంలో చాపర్తి కనుకయ్య,బొంద్యాలు, మర్రి కోటిలింగం,తోట కమలాకర్, ఎంబాడి మహేందర్,పెర్ల రాజ్కుమార్,పెర్ల రవి,పెర్ల ఐలయ్య,పెర్ల సాంబయ్య, బక్కరాములు,సాంబయ్య,మండ చంద్రమౌళి,తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలలపై చర్య తీసుకోండి

**ఏ.బి.ఎస్.ఎఫ్ జిల్లా కార్యదర్శి నరేష్**

గీసుగొండ మే17 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని కొన్ని ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలు పాటించ కుండా, సి.బి.ఎస్.ఈ అనుమతి లేకుండా ఐఐటీ, మెడిసిన్, పేర్లతో ప్రచారం చేస్తుందని ఏ.బి.ఎస్.ఎఫ్ జిల్లా కార్యదర్శి నరేష్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయాపాఠశాలల పై చర్య తీసుకోవాలని వరంగల్ డీఈవో, గీసుగొండ ఎం.ఈ.ఓ కు పిర్యాదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

# గులాబీ జెండా పేదలకు అండ!!

**రేవంత్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి**

**బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి బానోత్ నెహ్రూ నాయక్**



కొత్తగూడ ,మే 17,(మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు పాలనలో తెలంగాణ రాష్ట్రం ఎంత అభివృద్ధి చెందిందని గులాబీ జెండా పేద ప్రజలకు అండగా ఉంటుందని, కొత్తగూడ మండల, బిఆర్ ఎస్అధికారప్రతినిధి బానోత్ నెహ్రూ నాయక్ అన్నారు.ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు కాగానే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తానని చెప్పి కాలయాపన చేస్తున్నాడని రైతు పండించిన వరి క్వింటా కు 500/- రూపాయలు ప్రకటించి నేడు కేవలం సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తానని అనడం సరైందికాదనిఅన్నారు.తెలంగాణ రాష్ట్రంలో 80% దొడ్డ రకం వడ్లు పండిస్తారని అన్నారు. మహిళలకు నెలకు 2500 /- హామీ ముఖ్యమంత్రి మరిచిపోయాడా అనే సందేహం వస్తుందని అన్నారు. ఆరు గ్యారెంటీ లను అమలు చేయకుంటే ప్రభుత్వం పై ప్రజల తిరుగుబాటు తప్పదని అన్నారు.

## నేటి బి.ఆర్.ఎస్ ఎమ్మెల్సీ సమావేశానికి తరలిరండి

**పసుల రాజేందర్ బిఆర్ఎస్ గ్రామపార్టీ అధ్యక్షుడు**



గీసుగొండ మే17 మేజర్ న్యూస్ (సూర్య): దామెర మండల కేంద్రం లోని ఏ.ఎన్.ఆర్ గార్డెన్ లో నేడు జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ సమావేశానికి గ్రాడ్యుయేట్లు,అధిక సంఖ్యలో తరలిరావాలని గీసుగొండ బిఆర్ఎస్ గ్రామపార్టీ అధ్యక్షుడు పసుల రాజేందర్ పిలుపునిచ్చారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న వరంగల్-ఖమ్మం-నల్గొండ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భా గంగా వరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అధ్యక్షతన జరుగనున్న సమావేశానికి ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి హాజరావుతారని,బిఆర్ఎస్ ముఖ్య నాయకులు,కార్యకర్తలు,అధిక సంఖ్యలో తరలివచ్చి సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

**ఉప్పరపల్లిలో చోటుచేసుకున్న సంఘటన**

చెన్నారావుపేట మే 17 (సూర్య మేజర్ న్యూస్): తాటి చెట్టు పై నుండి జారి కింద పడడంతో గీత కార్మికుడికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో శుక్రవారం వెలుగులోకి వచ్చింది. ఇదే గ్రామానికి చెందిన మండ అంజిగౌడ్ అనే గీత కార్మికుడు రోజువారి మాదిరిగానే వృత్తిలో భాగంగా గ్రామ శివారులో తాటి చెట్టు ఎక్కి కళ్ళు గీసే క్రమంలో ప్రమాదవశాత్తు మోకుజారి తాటి చెట్టు పై నుండి కింద పడ్డాడు.ఈ ప్రమాదంలో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి అతన్ని చికిత్స నిమిత్తం వరంగల్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు.



# పట్టభద్రుల సమావేశం విజయవంతం చేయండి

### బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు సిరిసే శ్రీకాంత్



గీసుగొండ మే17 మేజర్ న్యూస్ (సూర్య): దామెర మండల కేంద్రంలోని ఏఎన్ఆర్ గార్డెన్ నేడు జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ సమావేశానికి పట్టభద్రులు, మేధావులు అధిక సంఖ్యలో తరలిరావాలని గీసుగొండ బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు సిరిసే శ్రీకాంత్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27న జరగ నున్న వరంగల్-ఖమ్మం-నల్గొండ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అధ్యక్షతన సమావేశం జరుగుతుందని, ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి హాజరావుతారని,బిఆర్ఎస్ ముఖ్య నాయకులు,కార్యకర్తలు,అధిక సంఖ్యలో తరలివచ్చి సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

# ఇంటర్ ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

### అమీనాబాద్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ప్రసన్నలక్ష్మి

చెన్నారావుపేట మే 17 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని ఆమీనాబాద్ గ్రామంలోని మోడల్ స్కూల్ లో ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులను అహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఈ నెల 25 చివరి తేది లోపు online website www. tsmodelschools.comలో దరఖాస్తు చేసుకోవాల న్నరు. ఎంపీసీలో 40 సీట్లు, బైపీసీలో 40 సీట్లు, సీఈసీలో 40 సీట్లు, ఎంఈసిలో 40 సీట్లు ఉన్నట్లు తెలిపారు. ఎంపిక మెరిట్ కం రోస్టర్ ఆధారంగా జరుగుతాయన్నారు. చెన్నారావుపేట మండలంలోని విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. కావున విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆన్ లైన్ దరఖాస్తులకు చివరి తేదీ ఈనెల 25 వరకు ఉందని ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవడానికి ఎలాంటి ఫీజు ఉండదని ఆమె తెలిపారు.



# వెంకటాపురం మండలంలో ఇసుక లారీల వల్ల ట్రాఫిక్ సమస్య

వెంకటాపురం నూగూరు మే 17 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో ఇసుక లారీల వల్ల ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. వెంకటాపురం ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఆగడం వల్ల 15 నిమిషాల పాటు ట్రాఫిక్ సమస్య ఏర్పడింది రహదారిపై ఇసుక లారీలను ఇష్టారాజ్యంగా నిలుపుతున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇసుక క్వారీల్లో ఉన్న ఇసుకను లోడ్ చేసేందుకు మూడు కిలోమీటర్ల పొడవునా లారీలను ఇష్టానుసారంగా నిలుపుతున్నారని ఆరోపించారు. ఇసుక లారీల ఇష్టారాజ్యం వల్ల ఇతర వాహనాలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అడ్డంగా ఇసుక లారీలు నిలిపేస్తున్న సమయాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ అవుతోందని.. ట్రాఫిక్ క్లియర్ చేసే వరకు చాలా అవస్థలు పడుతున్నామని వాహనదారులు వాపోతు అ న్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇసుక లోడ్ కోసం వచ్చే లారీలు నిలిపేందుకు ఇతర ఏర్పాట్లు చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



# సింగారం ఇసుక క్వారీని రద్దు చేయాలి

### తహసీల్దారుకు వినతిపత్రం ఇచ్చిన గ్రామస్తులు



కన్నాయిగూడెం, మే17(మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని సింగారం గ్రామంలో ఇసుక మాఫియా రెచ్చిపోతుంది. పగలు రాత్రి తేడా లేకుండా ప్రైవేట్ సైన్యం ఏర్పాటు చేసి ఇష్టారాజ్యంగా తవ్వకాలు చేస్తున్నా కూడా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని సింగారం గ్రామస్తులు శుక్రవారం రోజున తవ్వకాలను అడ్డుకున్నారు. అనుమతి ఉన్న పట్టా భూముల్లో కాకుండా నడి గోదావరిలో తవ్వకాలు చేస్తున్నారని ఇష్టానుసారంగా తవ్వకాలు చేస్తే తమ పంట భూములు, చేన్లు కోతకు



గురైతాయని రైతులు ఆందోళన చేశారు.అనుమతులు ఉన్న చోట కాకుండా నడి గోదావరిలో 10 నుంచి 15 మీటర్ల వరకు తవ్వకాలు చేస్తున్నా కూడా టీఎస్ఎండీసీ అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.అనంతరం గ్రామస్తులు అందరూ కలిసి కన్నాయిగూడెం తహసీల్దార్ యం. డీ సలీంకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం రైతులు మాట్లాడుతూ ఓవర్ లోడ్ కారణంగా రోడ్లు పాడైపోతున్నాయని, ద్విచక్ర వాహనాల మీద ఊరిలో తిరగాలంటేనే జనం జంకుతున్నారన్నారు.తమ వినతిపత్రంపై స్థానిక తహసీల్దార్ సానుకూలంగా స్పందించి సింగారం ఇసుక క్వారీపై తక్షణమే తనిఖీలు చేసి నివేదిక ఇవ్వాలని కిందిస్థాయి సిబ్బందిని ఆదేశించినట్లు రైతులు మీడియాకి తెలిపారు.

# పెరిగిన 12 శాతం రేట్లు బీహార్ కార్మికులకు సైతం అమలు చేయాలి

### ఐఎఫ్టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారపు శ్రీధర్

కేసముద్రం, మే 17 ,మేజర్ న్యూస్ (సూర్య): పెరిగిన 12 శాతం రేట్లు బీహార్ కార్మికులకు సైతం అమలు చేయాలని తెలంగాణ హామాలి అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారపు శ్రీధర్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ముఖ్య కార్యకర్తల సమావేశం హమాలీ యూనియన్ అధ్యక్షులు మిట్టకడుపుల వెంకన్న అధ్యక్షతన జరిగింది.సమావేశానికి శివారపు శ్రీధర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. కేసముద్రం మార్కెట్ పరిధిలోని కార్మికులకు వేతనాలు అమలు చేయడంలో వ్యాపారుల మొండివైఖరి వీడాలని,31 డిసెంబర్ 2023న జరిగిన అగ్రిమెంట్ ప్రకారం1జనవరి 2024 నుండి అమలు కావలసిన నూతన రేట్లను కొంతమంది వ్యాపారులు అమలు చేయకుండా కార్మికుల దోచుకుంటున్నారని అన్నారు.

ఈ అగ్రిమెంట్ లో లోకల్ కార్మికులతో పాటు గత నాలుగు సంవత్సరా లుగా మార్కెట్ ను నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న బీహార్ కార్మికులకు నూతన రేట్లు అమలు చేయకుండా లోకల్ వాళ్లను,ఎప్పటి నుండో ఉంటున్నటువంటి బీహారి కార్మికులను సైతం వెళ్లగొట్టి కొత్తవారిని తీసుకొచ్చుకుంటామని, కొంతమంది వ్యాపారస్తులు మేము తక్కువకే చేయించుకుంటాం మీకేం కడుపునొప్పి అంటు బెదిరింపులకు దిగుతున్నారని శివారపు శ్రీధర్ పేర్కొన్నారు.బీహార్ కార్మికులు పనిచేస్తున్న చోట లోకల్ కార్మికుల పని కోల్పోతున్నప్పటికీసీజన్ రాగానే ఇబ్బంది ముబ్బడిగా బీహార్ కార్మికులని ఎలాంటి అనుమతులు లేకుండా దిగుమతి చేసుకొని తమ ఇష్టానుసారంగా కార్మికులను ఇబ్బంది పెడుతూ వారి పొట్ట కొడుతున్నారని శ్రీధర్ ఆవేదన వ్యక్తం చేశారు.జనవరి ఒకటి నుండి అమలు చేయవలసిన రేట్లు అమలు చేయకుంటే కార్మికులతో ఆందోళన చేయాల్సిన పరిస్థితి



ఏర్పడుతుందని ఇప్పటికే అనేకసార్లు ఛాంబర్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి తో మొర పెట్టుకున్నప్పటికీ కొంతమంది వ్యాపారులు మొండి చేస్తున్నారని,వారి వల్ల కార్మిక వర్గానికి తీవ్ర నష్టం జరుగుతుందని, ఈ విషయపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని కార్మికులకు తగు న్యాయం చేయాలని శ్రీధర్ కోరారు.కార్మికులకు రావలసిన డబ్బులు యధావిధిగా ఇవ్వనట్లయితే ప్రత్యక్ష ఆందోళనకు ఐఎఫ్టియు యూనియన్ పూనుకుం టుందని శ్రీధర్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ అధ్యక్షులు మిట్టగడుపుల వెంకన్న, కార్యదర్శి బండి రాజు, బీహార్ కార్మికులు సోహన్ యాదవ్, చందన్ కుమార్ యాదవ్, అస్లోక్ యాదవ్, హౌ దేశ్ కుమార్ యాదవ్, రాజ్ బలి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జులను గెలిపించాలి



వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్

హాజరైనా కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి

నర్సంపేట :మే 17 మేజర్ న్యూస్ (సూర్య ): వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎన్నికల్లో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ కోరారు. శుక్రవారం పట్టణం లో నర్సంపేట నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న సమావేశంలో ముఖ్య అతిథిగా వరంగల్ ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జి కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా గంట రవికుమార్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ, అలాగే పట్టభద్రుల ఎన్నికల్లో రెట్టింపు ఉత్సహం తో కృషి చేయాలని విజయానికి ముందుండి పోరాడాలని, బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించగలరని కోరారు. ఈ సందర్భంగా కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ బిజెపి పార్టీ గెలవాలంటే క్రమశిక్షణతో పని చేయాలని,కార్యకర్తల బలం ఉండాలని, ప్రత్యర్థి ఎంత బలవంతుడైన కార్యకర్తలు సమిష్టిగా పనిచేస్తే ఎంతటి బలవంతుడైన ఓడగొట్టే శక్తి కార్యకర్తల కు ఉంటుందని అన్నారు.నరేంద్ర మోడీ సంక్షేమ ఫలాలు మేధావిలకు విద్యావేత్తలు గమనిస్తున్నారని ఈసారి నరేంద్ర మోదికి ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని,కార్యకర్తలు మేధావి వర్గాన్ని విద్యార్థి వర్గాన్ని కలిసి



ఓటును అభ్యర్థించాలని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు కనుమరుగు చేశారని ఈ కాంగ్రెస్ గవర్నమెంట్ ఏర్పడి మూడు నెలల్లోనే వైఫల్యాలను మేధావులు గమనించారని మేధావుల వర్గం ఆలోచించి ఈసారి మోడీ గ్యారెంటీ ని కోరుకుంటున్న అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎడ్ల అశోక్ రెడ్డి, నర్సంపేట నియోజకవర్గ నాయకులు డాక్టర్ గోగుల రానా ప్రతాప్ రెడ్డి, నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్సీ ఇంచార్జ్ లు విష్ణువర్ధన్ రెడ్డి, మోహన్ రెడ్డి,పార్లమెంట్ కోకన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కంభంపాటి పుల్లారావు, ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహులు, నియోజకవర్గ మండలాల ఇన్చార్జిలు, అధ్యక్షులు, బిజెపి ముఖ్య నాయకులు, బీజేవైఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మృతుడు కుటుంబానికి నివాళులు అర్పించిన మాజీ జడ్పిటిసి మేడిశెట్టి రాములు

పర్వతగిరి( మే 17) సూర్య న్యూస్: పర్వతగిరి మండలం కల్లెడ గ్రామం లోని చిరుత నాగరాజు మృతిచెందగా పదవరోజు మృతుడు చిరుత నాగరాజు ఫొటోకు పూలతో మాజీ జెడ్పిటిసి మేడిశెట్టి రాములు నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులని పరామర్శించి, ధైర్యం చెప్పి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు వైస్ ఎంపీపీ,ఏడుదొడ్ల జితేందర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, చిన్నపాక శ్రీనివాస్ కల్లెడ మాజీ సర్పంచ్, ఎర్రుల శ్రీనివాస్ సోమారం మాజీ సర్పంచ్, కరిమిళ్ల దుర్గారావు, కాంటం ఏకాంతం బిఆర్ఎస్ మండల నాయకులు, బోట్ల భాస్కర్ తదితరులు పాలుగొన్నారు.

## చిరకాలం ప్రజల మదిలో మొలుగూరి దంపతులు

మొలుగూరి దంపతులను సన్మానించిన కాంగ్రెస్ నేతలు

పరకాల, మే 17, మేజర్ న్యూస్: ఎన్నో మంచి పనులు చేసిన మొలుగూరి దంపతులు చిరకాలం ప్రజల మదిలో ఉంటారని పరకాల ఉమ్మడి ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి అన్నారు. శుక్ర వారం పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి చంద్రకళ బిక్షపతి వి వాహవార్షికోత్సవాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ నేతలు మొలు గూరి దంపతులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బొమ్మకంటి చంద్రమౌళి మాట్లాడారు. కార్యక్రమంలో చెరెపెల్లి మొగిలి, ఒంటేరు వరుణ్, బొచ్చు జెమిని, ఒంటేరు రవికుమార్, బొచ్చు అనిల్, ఒంటేరు సుధాకర్, బొచ్చు సంపత్ బొచ్చు అఖిల్ పాల్గొన్నారు.



# రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ నాయకులకు లేదు

డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి

కేసముద్రం, మే 17 ,మేజర్ న్యూస్ (సూర్య): రైతుల గురించి మాట్లాడే హక్కు బీఆర్ఎస్ నాయకులకు లేదని డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కేసముద్రం మండలం అమీనాపురం గ్రామం లో గ్రామ పార్టీ అధ్యక్షులు సామ సుధాకర్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత విషయాలపై సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడు తూ.. గురువారం బిఆర్ఎస్ నాయకులు కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ముందు రైతులకు ఏదో అన్యాయం జరుగుతున్నట్లుగా ధర్నా చేయడం సిగ్గుచేటు అని, రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్ నాయకు లకు లేదు అన్నారు. పది సంవత్సరా లు అధికారంలో ఉన్నప్పు డు రైతులకు రుణమాఫీ లక్ష రూపాయలు చేస్తానని చేయకపోవడం,చాలాసార్లు వర్షాలతో రైతులు పంట నష్టం పోయినప్పుడు ఒక పైసా ఇవ్వని మీరు , కేంద్రంలో బిజెపి రైతు వ్యతిరేక నల్ల చట్టాలు తెచ్చినప్పుడు దానికి మద్దతు పలికిన మీరా ఈరోజు రైతుల గురించి మాట్లాడేదని మహేందర్ రెడ్డి ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు దొడ్డు రకం వరిని పండించవద్దని బలవంతంగా రైతులను వ్యవసాయ శాఖతో చెప్పించి వ్యాపారస్తులను దొడ్డు రకం వరి ధాన్యం విత్తనాలు అమ్మితే కేసులు పెడతామని బెదిరించింది నిజం కాదా, అప్పుడు రైతులు దొడ్డు రకం ధాన్యం అయితే దిగుబడి ఎక్కువ వస్తుంది సన్న రకం రాదు అని చెప్పిన ఆనాడు మీకు రైతుల బాగోగులు గుర్తుకు రాలేదా, ఈ రోజు సన్న ధాన్యానికి దొడ్డు రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇవ్వాలని, రైతులకు రుణమాఫీ చేయాలని మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ఆగస్టు 15 లోపు రెండు లక్షల రూపాయల రుణమాఫీని చేసి తీరుతానని చెప్పడం మీకు తెలియదా అని, ఆరు గ్యారెంటీలలో ఐదు గ్యారెంటీలను నెరవేర్చి పార్లమెంటు



ఎన్నికలలో ప్రజల ముందుకు వెళ్లి చెప్పడం జరిగిందని, దానికి ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ పక్షాన నిలబడి మరి అధిక ఎంపీ సీట్లు కాంగ్రెస్ పార్టీ గెలవబోతుందని తెలిసి బిఆర్ఎస్ నాయకులు ఏమి చేయాలో తెలియక కొత్తగా రైతుల కోసం అని మాట్లాడడం వారి అవివేకానికి నిదర్శనం అన్నారు.బీఆర్ఎస్ నాయకులు నిరసన చేసినా చేయకపోయినా ఇది రైతు ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ కచ్చితంగా నెరవేర్చి రైతుల వెన్నంటి ఉండి వారి కష్టసుఖాలలో పాలు పంచుకొని రైతుల యొక్క సమస్యలన్నిటిని తీర్చే బాధ్యత తీసుకుంటుందని అన్నారు. 10 సంవత్సరాల వరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని, ప్రజా పాలన రైతు పక్షపాతిగా పరిపాలన చేస్తుందని తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని స్థానాలలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని అంబటి మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, పోతుల రవి,లింగాల నేతాజీ, మందుల కృష్ణమూర్తి, వేల్పుగొండ ఏలియా, కొనకటి మహేందర్ రెడ్డి, లాకావత్ బాలు నాయక్, కొనకటి యాకయ్య, సింగిరెడ్డి సురేందర్ రెడ్డి, కొనకటి వెంకటరెడ్డి, కొనకటి ఐలయ్య పాల్గొన్నారు.

# వడగండ్ల వానతో ఆరిగోస పడుతున్న అన్నదాతలు



### తడిసి ముద్ద అయినా వరి ధాన్యం
### ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలంటూ అన్నదాతల ఆవేదన

పరకాల రూరల్ మే 17 మేజర్ న్యూస్: గ్రామాలలో వరి ధాన్యం కోసి కల్లాల వద్ద ఆరబోసి అమ్ముకుందా మనే సమయానికి వడగండ్ల వానతో అన్నదాతలు అరిగోస పడుతూ దాన్యంపై భద్రత కవర్లు కప్పిన కూడ వరి ధాన్యం నీటిలో కొట్టుకపోవడం జరిగిందని అన్నదాతలు కన్నీరు పెడుతూ రోధిస్తున్నారు. పరకాల మండలం లక్ష్మీపురం గ్రామంలో మీడియా ముఖంగా అన్నదాతలు ఆవేదనతో మాట్లాడుతూ విత్తనం పెట్టి పంట తీసి అమ్ముకొని అప్పులు కట్టుకుంటామని సమయానికి ఈ అకాల వర్షం వచ్చి దాన్యం మొత్తం కొట్టుకపోయి మిగిలిన దాన్యం తడిసి ముద్ద కావడం జరిగిందని మా బతుకులు మారేది ఇంకెప్పుడు అని అప్పులు కుప్పలుగా పెరుగుతాయి తప్ప మేము చేసేది ఏమీ లేదు అని నిరుత్సాహస్థితిలో రైతులు రోదిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వడగండ్ల వానతో పంట నష్టం జరిగిన రైతులను మరియు వర్షానికి వరి ధాన్యం కొట్టుకుపోయిన రైతులను గుర్తించి తక్షణమే ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని లేనియెడలో మా బతుకులు బుగ్గి పాలు కావడం జరుగుతుందని లక్ష్మీపురం గ్రామం ఒక మహిళ రైతు ఆవేదన వ్యక్తం చేశారు. మే నెలలో ఎన్నడూ లేని విధంగా వర్షాలు పడుతూ చేతికి అందిన



పంట తడిసి ముద్దయి ఇలాంటి పరిస్థితులు వచ్చినప్పుడు రైతులు ఎలా వ్యవసాయం చేయాలని ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేస్తే తప్ప అన్నదాతలు వ్యవసాయం చేసే పరిస్థితిలో లేరు అని అన్నారు. వరి ధాన్యం నష్టం జరిగిన రైతులను గుర్తించి తక్షణమే వారికి నష్టపరిహారం చెల్లించేలా చర్యలు చేపట్టాలని పలు రైతు సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.



## ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను తనిఖీ చేసిన కలెక్టర్ సిక్తా పట్నాయక్



హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 17 , మేజర్ న్యూస్: వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని లోక్ సభ ఎన్నికల ఈవీఎంలను భద్రపరచిన స్ట్రాంగ్ రూములను హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ శుక్రవారం తనిఖీ చేశారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉన్న హనుమకొండ జిల్లాలోని పరకాల, వరంగల్ పశ్చిమ శాసనసభ నియోజకవర్గ పరిధి లోని పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఈవీఎంలను స్ట్రాంగ్ రూములలో భద్రపరచగా సాధారణ తనిఖీలలో భాగంగా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూముల వద్ద భద్రతా ఏర్పాట్లు, రికార్డుల నిర్వహణ, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ, తదితర ఏర్పాట్లను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్ట్రాంగ్ రూముల వద్ద ఉన్న ఏర్పాట్లను గురించి పరకాల ఏఆర్ఓ , ఆర్డీవో డాక్టర్ కె. నారాయణ ను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## టైలరింగ్ కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు



పరకాల రూరల్ మే 17 మేజర్ న్యూస్: పరకాల మండలం పోచారం గ్రామంలో గ్రామ సమైక్య సంఘం భవనంలో మహిళా సమైక్య సంఘ సభ్యుల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫాం దుస్తులు కుట్టడానికి కుట్టు మిషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు. డిపిఎం స్వామి. ఏపీఎం క్రాంతి. ఎపిఓ ఇందిర .హాజరై టైలరింగ్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఈ తరంలో మహిళలే మహారాణులని మహిళలే అన్ని రంగాల్లో ముందున్నారని కొనియాడారు సభ్యులకు కేటాయించిన దుస్తులు తప్పనిసరిగా ఈనెల 25వ తేదీ లోపు అప్పగించాలని వారికి తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కవిత, విఓ అధ్యక్షురాలు, సీఏలు మహిళా సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి 50కిలోల బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ

భీమదేవరపల్లి, మే 17, మేజర్ న్యూస్ : భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ గ్రామానికి చెందిన మోరే బుచ్చయ్య మృతి చెందగా పెద్ది వెంకట నారాయ ణ గౌడ్ భార్య పెద్ది వసంత చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు అందచేశారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు ఊస కోయిల ప్రకాష్, బిసి సెల్ మండల అధ్యక్షులు పొన్నాలమురళి, కాంగ్రెస్ సినియ ర్ నాయకులు బెల్లంపల్లి రాజయ్య, అధ్యక్షులు గూళ్ల పూర్ణచందర్, సట్ల మధు, మహిళాఅధ్యక్షురాలు కవ్వంపల్లి స్వర్ణలత, స్నేహలత, అంబాల రాజ్ కుమార్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రంగు మణిదీప్ గౌడ్, నాగరబోయిన నాగరాజు, బెల్లంపల్లి రంజిత్, మాడుగుల అమర్ , జక్కుల మచ్చగిరి , కొకిస భద్రయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.



## రుణమాఫీ అమలు చేయాలి



పర్వతగిరి( మే 17) సూర్య న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2023 సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కొన్నిటిని అమలుపర్చి పార్లమెంటు ఎన్నికలకు వెళ్లిన విషయం తెలిసిందే. అలాగే ఇటీవల సీ.ఎం రేవంత్ రెడ్డి పరిపాలనపై దృష్టి పెడతానని చెప్పడం ద్వారా 2018 డిసెంబర్ 1వ తేదీ నుండి అప్పులు తీసుకున్న రైతులకు రుణమాఫీ పథకాన్ని వర్తింపచేయాలని ధరణి రైతు సంక్షేమ సంఘం పర్వతగిరి మండల రైతులు కోరుతున్నారు. ఇటీవల పలు పత్రికల్లో 2019 ఏప్రిల్ 1వ తేదీ నుండి, 2023 డిసెంబర్ 10వ తేదీ లోపు అప్పులు తీసుకున్న రైతులకు రుణమాఫీ వర్తిస్తుందని వచ్చిన దానిపై, కొంత వెసులుబాటు కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరుతున్నారు. కీర్తిశేషులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కేవలం ముగింపు తేదీ మాత్రమే ప్రకటించి, అంతకుముందు ఉన్న రైతుల పాత బకాయిలు మొత్తము రుణమాఫీ చేశారని, అలాగే అప్పులు చెల్లించిన రైతులకు కూడా ఒక్కొక్కరికి 5000 రూపాయల చొప్పున బోనస్ కూడా ఇచ్చారని, సీఎం రేవంత్ రెడ్డి రైతుల కోరికను మన్నించి నాలుగు నెలల సమయం వెసులుబాటు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రైతులకు ఎంత అప్పు తీసుకున్నా కానీ, రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం రెండు లక్షల రుణమాఫీ చేయాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ధరణి రైతు సంక్షేమ సంఘం అధ్యక్షుడు కొల్లూరి దేవేందర్, ప్రధాన కార్యదర్శి బక్కి రాజు, ఉపాధ్యక్షుడు బక్కి శ్రీనివాస్ సభ్యులు వర్ధినేని కేశవరావు, కొల్లూరి వెంకటస్వామి, కొల్లూరి మల్లయ్య, ఎండి యాకూబ్, బక్కి యాకయ్య, చిరుకొండ అంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# యేసు చూపిన శాంతి మార్గంలో పయనించాలి

**శతవత్సర గ్రామవిర్భావ జూబ్లీ వేడుకలు నిర్వహించడం అభినందనీయం**

**హైదరాబాద్ అగ్ర పీఠాధిపతులు కార్డినల్ పూల అంథోని**

**తిమ్మరాయిని పహాడ్ లో సమిష్టి దివ్య బలి పూజ**

**పెద్ద ఎత్తున పాల్గొన్న గ్రామస్తులు, భక్తులు**




చెన్నారావుపేట మే 17 (సూర్య మేజర్ న్యూస్): యేసు చూపిన శాంతి మార్గంలో పయనించాలని హైదరాబాద్ అగ్ర పీఠాధిపతులు, ప్రధాన అర్చకులు, మహా శ్రేష్టులు కార్డినల్ పూల అంథోని అన్నారు. మండలంలోని తిమ్మరాయిని పహాడ్ గ్రామంలో శతవత్సర గ్రామవిర్భావ జూబ్లీ వేడుకల్లో ఆయన



ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పునీత రాయప్ప బోధన పీఠ దేవాలయం చర్చి వద్ద గ్రామావిర్భావ మహోత్సవ కృతజ్ఞత బలి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పీఠాధిపతులచే సమిష్టి దివ్య బలి పూజను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా గ్రామస్తులు, భక్తులు అందరూ సమిష్టిగా కలిసి శతవత్సర గ్రామావిర్భావ జూబ్లీ వేడుకలను నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. అనంతరం ఆయన గ్రామస్తులు, భక్తులకు శాంతి సందేశాన్ని అందించారు. ప్రభువు చూపిన మార్గంలో పయనించాలని ఏసుప్రభు దీవెనలతో ఈ ప్రాంతమంతా సుభిక్షంగా ఉండాలని ఆయన ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. అనంతరం చర్చి ముందు ఏర్పాటుచేసిన రక్షణ పతాక స్థూపాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గుడి పెద్దలు పీఠాధిపతులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సహా అర్చకులు వరంగల్ పీఠాధిపతులు డాక్టర్ ఉడుముల బాల, నెల్లూరు పీఠాధిపతులు ఎం.డి. ప్రకాశం, గుంటూరు పీఠాధిపతులు చిన్నాబత్తిని భాగయ్య, ఖమ్మం పీఠాధిపతులు సగిలి ప్రకాష్, నల్లగొండ పీఠాధిపతులు కరణం ధమన్ కుమార్ కుమార్, పునీత రాయప్ప బోధన పీఠ దేవాలయం విచారణ గురువు తుమ్మ యాగారెడ్డి, గుడి పెద్దలు, గ్రామ గురువులు, మతవాసులు, విశ్వాసులు, శతవత్సర గ్రామవిర్భావ ఉత్సవ కమిటీ బాధ్యులు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.





# నిరుద్యోగులను మోసం చేసిన కాంగ్రెస్



**రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి**

**ఏనుగుల రాకేష్ రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి**

నర్సంపేట మే 17 మేజర్ న్యూస్ (సూర్య ): రాబోయే పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో బీ ఆర్ఎస్ పార్టీ బలపరిచిన ఏనుగుల రాకేష్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రాయుడి రవీందర్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు నాగేల్లి వెంకట్ నారాయణ లు పిలుపునిచ్చారు.పట్టణం లోని 24 వార్డుల ఎమ్మెల్సీ ఇన్చార్జిలతో ఎమ్మెల్సీ పట్టణ ఇంచార్జ్ లు గోనె యువరాజు,రాయిడి దుశాంత్ రెడ్డి ల అధ్యక్షతన శుక్రవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మెగా డీఎస్సీ జాబ్ క్యాలెండర్ పేరుతో ఓట్లు వేయించుకొని కాంగ్రెస్ నిరుద్యోగులను మోసం చేసిందని, నాలుగువేల నిరుద్యోగ భృతి 50 వేల ఖాళీలతో మెగా డీఎస్సీ పెడతామని చెప్పి అధికారంలోకి వచ్చి ఐదు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు జాబ్ క్యాలెండర్ ప్రకటన ఊసే లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న బ్లాక్ మెయిలర్ అని, ప్రశ్నిస్తానని చెప్పే మల్లన్న కాంగ్రెస్ పార్టీని ఒక్క సారైనా ప్రశ్నించారా అని నిల దీశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించేవాడు కావాలో, ప్రభుత్వాన్ని ప్రశంసించే వారు కావాలో ఆలోచించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నాగిశెట్టి పద్మ ప్రసాద్, దేవోజు తిరుమల సదానందం, ఎండి పాషా,గంధ రజిత చంద్రమౌళి, పట్టణ ప్రచార కార్యదర్శి మండల శ్రీనివాస్ ,క్లస్టర్ బాధ్యులు బండి రమేష్, వార్డు అధ్యక్షులు,తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కడియం

స్టేషన్ ఘనపూర్, మే 17,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలంలోని ఇప్పగూడెం గ్రామానికి చెందిన నీరటి సోమయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి మృతుని చిత్ర పటానికి పూల మాలల వేసి నివాళులు అర్పించారు.బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యాన్ని ఇచ్చారు.అదేవిధంగా సముద్రాల గ్రామ మాజీ ఉప సర్పంచ్ ఇమ్మడి ప్రసాద్ అనారోగ్యంతో బాధపడుతుంటే ప్రసాద్ ఇంటికి వెళ్లి ధైర్యం చెప్పి అతని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ నిర్మాణం కోసం అధికారుల తాత్కాలిక ఏర్పాటు

భూపాలపల్లి రూరల్ మే 17 మేజర్ న్యూస్ సూర్య: భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని మసీదువాడలో ఇండ్ల మధ్యలో మురుగు నీరు చేరి కాలనీ వాసులు ఇబ్బంది పడుతున్న సమస్యపై సూర్య దినపత్రిక కథనాన్ని ప్రచురించింది. ఈ కథనానికి స్పందించిన అధికారులు శుక్రవారం జెసిబి సహాయంతో తాత్కాలిక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఎంపీఓ ఉపేంద్రయ్య , గ్రామపంచాయతీ సెక్రెటరీ షగీర్ ఖాన్ మాట్లాడుతూ ఈ సమస్య పూర్తిస్థాయిలో పరిష్కరించాలంటే చు ట్టుపక్కల ఉన్న భూ యజమానులు వారి యొక్క ఇంటి స్థలాల్లో మట్టి కొట్టించాలని లేనియెడలో గ్రామపం చాయతీ ద్వారా వారికి నోటీసులు జారీ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మురికి నీరు నిల్వ ఉండడంతో ఇబ్బంది పడుతున్న కాలనీవాసులకు మురికి నీరు ఒకేచోట నిల్వ ఉండకుంట తాత్కారికా ఏర్పాటు చేసినందుకు అధికారులకు కృతజ్ఞత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అడ్డూరి బాపు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## భరత మాత ముద్దు బిడ్డ దగ్గు వెంకన్న

### ఘనంగా దగ్గు వెంకన్న వర్ధంతి వేడుకలు



పరకాల, మే 17, మేజర్ న్యూస్: భరత మాత ముద్దు బిడ్డ దగ్గు వెంకన్న అని పరకాలలో ఏబీవీపీ విస్తరించేందుకు దగ్గు వెంకన్న ఎంతో కృషి చేశారని ఏబీవీపి పూర్వ విద్యార్థులు అన్నారు. శుక్రవారం పరకాలలో దగ్గు వెంకన్న వర్థంతి వేడుకలు పరకాల పట్టణ పూర్వ విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. దగ్గు వెంకన్న చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దగ్గు వెంకన్న ను హత్య చేస్తే పరకాలలో జాతీయ వాదం ఆగిపోతుందని అనుకున్నారని ఆయన హత్యతో పరకాలలో ఎంతో మంది జాతీయ వాదులు పెరిగారని గుర్తు చేశారని తెలిపారు.ప్రతి రోజు పరకాల పట్టణ శాఖ వారిని స్మరించుకుంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజేపి రాష్ట్ర, జిల్లా నాయకుల దేవునూరి మేఘనాథ్, ఆర్ పి జయంత్ లాల్, దగ్గు విజేందర్ రావు, బెజ్జంకి పూర్ణచారి , దగ్గు రాజేశ్వ ర్ రావు, చందుపట్ల రమణా రెడ్డి, మారేడుగొండ భాస్కరాచారి, మార్త బిక్షపతి, గాజుల నిరంజన్ , కుక్కల విజయ్ కుమార్, పోశెట్టి శ్రీనివాస్, గండ్ర శ్రీనివాస్ రెడ్డి, రాజభద్రయ్య, సత్య నారాయణ, కానుగుల గోనాథ్, రవీందర్ రెడ్డి, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



# అంగ రంగ వైభవంగా శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలు

హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 17, మేజర్ న్యూస్: శ్రీ భద్రకాళి దేవస్థానంలో శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలు అంగ రంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం అమ్మ వారికి డోలోత్సవం నిర్వహించారు. ఉదయం భద్ర పీఠ సేవ , సాయంకాలం అశ్వవాహన సేవ పై అమ్మ వారిని ఊరేగించారు. భద్రకాళి భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలు శుక్రవారం నాటికి ఎనిమిదవ రోజుకు చేరుకున్నాయి.ఉదయం 4 గంటలకు అమ్మ వారికి నిత్యాహనికం నిర్వహించి చతుస్థానార్చన తరువాత అమ్మ వారికి డోలోత్సవం నిర్వహించారు. ఉదయం భద్రపీఠసేవ సాయంకాలం అశ్వవాహన సేవ పై అమ్మ వారిని ఊరేగించారు. బ్రహ్మోత్సవాలలో శుక్రవారం ఉభయ దాతలుగా కమ్మ సేవా సంఘం వరంగల్ వారు వ్యవహరించారు. భక్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చి అమ్మ వారినిదర్శించుకున్నారు. భక్తులకు ప్రత్యేక క్యూలైన్లు , ప్రసాదములు సక్రమంగా అందేలా ఆలయ ఈవో శేషు భారతి పర్యవేక్షించారు. కార్యక్రమంలో కమ్మ సంఘం అధ్యక్షులు మందడి కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి గంగవరపు రామకృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.







# ఏసుప్రభు దీవెనలతో సుభిక్షంగా ఉండాలి

### శతావత్సర గ్రామావిర్భావ జూబ్లీ వేడుకలు నిర్వహించడం చాలా సంతోషం

### నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

చెన్నారావుపేట మే 17 (సూర్య మేజర్ న్యూస్): ఏసుప్రభు దీవెనలతో ఈ ప్రాంతమంతా సుభిక్షంగా ఉండాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని తిమ్మరాయిని పహాడ్ గ్రామంలో శతావత్సర గ్రామావిర్భావ జూబ్లీ వేడుకలను పురస్కరించుకొని పునీత రాయప్ప బోధన పీఠ దేవాలయం చర్చి వద్ద గ్రామావిర్భావ మహోత్సవ కృతజ్ఞత బలి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పీఠాధిపతులచే దివ్య బలి పూజలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. 100 సంవత్సరాలు పూర్తయిన శుభ సందర్భంగా శతావత్సర గ్రామావిర్భావ జూబ్లీ వేడుకలను



గ్రామస్తులు, భక్తులు సమిష్టిగా కలిసి నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఏసుప్రభు దీవెనలతో తిమ్మరాయిని పహాడ్ గ్రామంతో పాటు ఈ ప్రాంతమంతా సుభిక్షంగా ఉండాలని సూచించారు. గత 40 సంవత్సరాలుగా తిమ్మరాయిని పహాడ్ గ్రామస్తులు నాకు చేదోడువాదోడుగా రాజకీయంగా సహకరించారని తెలిపారు. చర్చి ఆవరణలో ఎస్ డిఎఫ్ నిధుల నుండి రూ.7 లక్షలతో సిసి ప్లాట్ ఫామ్ పనులను చేయించినట్లు తెలిపారు.ఈ గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఆయన తెలిపారు. అనంతరం చర్చి ఫాదర్ తుమ్మ యాగ రెడ్డి ఆధ్వర్యంలో పీఠాధిపతులు, గుడి పెద్దలు ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి శాలువా కప్పి జ్ఞాపికను అందించి ఘనంగా సన్మానించారు. ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన క్రీడోత్సవాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందించి అభినందించారు. అనంతరం చర్చి ఆవరణలో సీసీ ప్లాట్ ఫామ్ శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్తులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



# ఇసుక దోచేస్తున్నారు..!



### చోద్యం చూస్తున్న టీఎస్ఎండీసీ
### సురవీడు సమీపంలోని గోదావరిలో ఇసుక తవ్వకాలు
### భారీ యంత్రాలతో రాత్రి పగలు డంపింగ్
### పట్టించుకోని సంబంధిత అధికారులు

వెంకటాపురంవెంకటాపురం నూగూరు మే 17 మేజర్ న్యూస్ సూర్య : ఏజెన్సీ ప్రాంతం అడిగే వారు లేరు.. చూసేవారు లేరు.. పట్టించుకునేవారు లేరు.. ఇసుక మాఫియా చెలరేగిపోతోంది. గోదావరి ఒడ్డునే అక్రమంగా తవ్వి ర్యాంపు ఏర్పాటు చేశారు. రాత్రి సమయంలో గోదావరిలో భారీ యంత్రాల సహాయంతో ఇసుక తవ్వి అక్రమంగా ఒడ్డుపై కోస్తున్నారు. పట్టించుకో వాల్సిన వ్యవస్థ ముడుపుల మత్తులో జోగుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. వెంకటాపురం మండలం సూరవీడు గ్రామంలో మూడు ఇసుక రాంపులకు అనుమతి పొందిన గుప్తదారులు ఇష్టానుసారంగా గోదావరిలో రహదారి నిర్మించి భారీ యంత్రాల సహాయంతో ఇసుకను తరలిస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు బాహాటం గానే వినిపిస్తున్నాయి జిల్లా కేంద్రం నుంచి 100 కిలోమీటర్లు ఉండగా ఏటూరు నాగారం ఐటీడీఏ నుంచి సుమారు 35 కి.మీ దూరంలో మారు మూల ప్రాంతా లు కావడం అక్రమార్కులకు కలసి వచ్చింది. పత్రికల్లో వార్తలు వచ్చినప్పుడు ఇసుక రవాణా తాత్కాలి కంగా నిలిపివేయడం. ఆ తర్వాత మళ్ళీ రాత్రి సమయాల్లో కొనసాగించడం పరిపాటిగా మారింది. రాత్రుళ్లు నిఘా అంతంత మాత్రంగా ఉండడంతో అక్రమార్కులు ఆడింది ఆట పాడింది పడక సాగిస్తున్నా రు గోదావరి నదిలోకి గ్రావెల్ రహదారి వేసి వాహనాలు గోదావరిలోకి వెళ్లేలా



మార్గం ఏర్పాటు చేశారు. ఇసుకను యంత్రాలతో తవ్వి వాహనాల్లో లోడ్ చేసు కొని తరలిస్తున్నారు. పలు శాఖల అధి కారులతో సన్నిహితంగా ఉండే కొందరు రాజకీయ నాయకు లే సూత్రధారులనే ఆరోపణలు వస్తున్నాయి. సురవీడు గ్రామంలోని మూడు ఇసుక ర్యాంపు లను పరిశీలిస్తే కళ్లు బైర్లు కమ్ముతాయి. కేజీఎఫ్ సినిమాను తపించేలా గోదావరిలో ఇసుక తవ్వేస్తున్నారు. గోదావరిలో సగభాగం వరకు ఇసుక యంత్రాలతో తవ్వేశారు. ప్రభుత్వం అధికారికంగా ఇసుక ర్యాంపు మంజూరు చేసింది. పీసా చట్టం ప్రకారం గోదావరిలో ఇసుకను మనుష్యుల ద్వారా తవ్వకాలు జరిపి ఇసుకను తరలించి ఒక స్టాక్ పాయింట్లో నిల్వ చే యాలి. ఆన్లైన్ ఇసుక బుకింగ్ ద్వారా ఇసుక అమ్మకాలు జరపాలి. కానీ ఇందుకు విరుద్ధంగా యంత్రాలతో ఇసుకను తవ్వి నిల్వ చేశారు.

## అనారోగ్యంతో ఆటో డ్రైవర్ మృతి



చెన్నారావుపేట మే 17 (సూర్య మేజర్ న్యూస్): అనారోగ్యంతో ఆటో డ్రైవర్ మృతి చెందిన సంఘటన మండలంలోని అక్కల్ చెడ గ్రామ శివారు కట్టయ్య పల్లె లో శుక్రవారం వెలుగులోకి వచ్చింది. స్థానికుల కథనం ప్రకారం... కట్టయ్యపల్లెకు చెందిన దుడ్డె శోభన్ (49) ఆటో డ్రైవర్ గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గత కొద్దిరోజులుగా అనారోగ్యానికి గురయ్యాడు. కుటుంబ సభ్యులు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య రజిత, కుమారుడు శ్రీకాంత్, కూతురు శ్రీలేఖ లు ఉన్నారు. శోభన్ కాంగ్రెస్ గ్రామ ఉపాధ్యక్షులుగా కొనసాగుతున్నాడు. శోభన్ మృతితో తోటి ఆటో డ్రైవర్లు, కాంగ్రెస్ నాయకులు పలువురు సంతాపం తెలిపారు. అలాగే అతని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## కోట్ల వెంకన్న కుటుంబానికి నాయకుల పరామర్శ



గణపురం మే 17 మేజర్ న్యూస్ సూర్య:మండల మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు కర్క పెల్లి తాజా మాజీ సర్పంచ్ పొట్ల నగేష్ తండ్రి పొట్ల వెంకన్న ఇటీవల మృతిచెందగా శుక్రవారం గణపురం మండల కాంగ్రెస్ నాయకులు పరామర్శించి సంతాపం తెలిపారు. చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గణపురం మాజీ సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్₹, పరశురాంపల్లి మాజీ సర్పంచ్ తాళ్లపల్లి మంజుల భాస్కర్ రావు, కత్తి సంపత్ గౌడ్, బత్తిని శంకర్ గౌడ్, ఏనుగుల సంపత్, తోట సాంబశివుడు, మార్నేని ఉపేందర్ రావు, బోయిని వినోద్,గుర్రం తిరుపతి గౌడ్,దౌడు రమేష్,పెంట రవి,పొట్ల. భరత్ లు ఉన్నారు.

# అంగన్వాడీ టీచర్‌ను హత్య చేసిన నిందితులు అరెస్ట్

### మూడు రోజులలో మిస్టరీని చేదించిన పోలీసులు

తాడ్వాయి మే 17 మెజర్ న్యూస్ సూర్య: ఈనెల 14మండలంలోని తాడ్వాయి,కాటాపూర్ మార్గమధ్యలోని అడవి ప్రాంతంలో అంగన్వాడి టీచర్ రడం సుజాత ను హత్య చేసిన నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ములుగు డిఎస్పి రవీందర్ తెలిపారు.శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిసి పుటేజీలు, సాంకేతిక పరిజ్ఞానంతో నిందితులను ఆచూకీ లభ్యం అయిందని ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం కాటాపూర్ క్రాస్ రోడ్డు దగ్గర పసర సిఐ శంకర్,తాడ్వాయి యస్ ఐ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా మోటార్ సైకిల్ పై వస్తున్న ఇద్దరు వ్యక్తులు పోలీసులను గమనించి పారిపోవుటకు ప్రయత్నించగా వారిని పట్టుకుని విచారించారని ఇందులో భాగంగా అంగన్వాడి టీచర్ ను అత్యాచారం చేసి హత్య చేసి మూడు తులాల బంగారు గోపి తాడు పుస్తెలను తీసుకెళ్లినట్లు ఒప్పుకున్నారని వివరించారు. నిందితులు ఎటునాగరం మండలం రొయ్యూరు గ్రామానికి చెందిన ఆకుదారి రామయ్య ,పగిడి జంపయ్య యలు ముందస్తు ప్రణాళిక ప్రకారమే ఆమెను హత్య చేశారని తెలిపారు.నిందితులు హత్యకు గురైన అంగన్వాడీ టీచర్ కు గతంలోనే పరిచయం ఉందని విచారణలో తేలిందని వివరించారు . నిందితుల వద్ద నుంచి హీరో గ్లామర్ మోటార్ సైకిల్ తో పాటు మూడు తులాల గోపి తాడు పుస్తెలు స్వాధీన పరచుకుని నిందితులను రిమాండ్ కు తరలించినట్లు డిఎస్పి తెలిపారు.మూడు రోజులలో మర్డర్ కేసును చేదించి నిందితులను పట్టుకొని రిమాండ్ కు తరలించి న సీఐ, ఎస్ఐలను డి ఎస్ పి అభినందించారు.ఈ కార్యక్రమంలో పసర సీఐ శంకర్,తాడ్వాయి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి ,ఏఎస్ఐ నారాయణ ,హెడ్ కానిస్టేబుల్ కిషన్,కానిస్టేబుల్స్ పి రమేష్, జే సాంబయ్య ,ఏ రమేష్, రాజీవ్ ,రాజేష్ ,తదితరులుపాల్గొన్నారు.



# కల్తీ విత్తనాలు అమ్మితే రైతులను మోసం చేస్తే సహించేది లేదు

## కన్నాయిగూడెం మండల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జాడి రాంబాబు



కన్నాయిగూడెం, మే17(మేజర్ న్యూస్ సూర్య): శుక్రవారం రోజున మీడియా సమావేశం లో కన్నాయిగూడెం మండల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జాడి రాంబాబు గారు మాట్లాడుగత రెండు మూడు సంవత్సరాల నుండి కన్నాయిగూడెం మండ లంలోని పలు డీలర్ల షాప్ లలో రైతులకు నకిలీ విత్తనా లు ఇచ్చి రైతులకు పంటల్లో నష్టం వచ్చి రైతులు అప్పుల పాలల్లో అయ్యి ఏమి చెయ్యా లో అర్థంకాక అయోమయంలో ఉన్నారన్నారు.ఈ సంవత్సరమైన ఎటు వంటి ఇబ్బంది జరగకుండా రైతులకు నాణ్యత గల విత్తనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఒకవేళ కల్తీ విత్తనాలు అమ్మిన రైతులను మోసం చేసిన దీనిపై రైతుల పక్షనా కఠిన చర్యలు తీసుకొని రైతులకోసం ఎంత టివారికైనా ముందుకు తీసుకెళ్తామని డీలర్లను హెచ్చరించారు. అదేవిధం గా కన్నాయిగూడెం మండలంలో అగ్రికల్చర్ ఆఫీసర్ ప్రస్తుతానికి ఇం చార్జిగా ఉన్నా ఏఓ జైసింగ్ కన్నాయిగూడెం మండల ఫర్టిలైజర్ డీలర్లతో అనుసంధనంతో ఉండి రైతులకు నకిలీ విత్తనాల విషయంలో డీలర్లకు సహకరిస్తు రైతులను మోసం చేస్తున్నారని మాట్లాడారు.వెంటనే దీనిపై ములుగు కలెక్టర్ గారు స్పందించి ఇంచార్జి ఏఓని తీసివేసి పెర్మనెంట్ ఏఓను పంపించేలా చూడాలని కోరారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం: ఏఈ విశ్వప్రసాద్



పరకాల రూరల్ మే 17 మేజర్ న్యూస్: నడి కూడ మండల కేంద్రంలోని 33/11 కెవి సబ్ స్టేషన్ పరిధిలోని చౌటుపర్తి గ్రా మంలో శనివారం విద్యుత్ లైన్‌కు ఆనుకుని ఉన్న చెట్లను తొలగించుటకు శని వారం మధ్యాహ్నం 3 గం టల నుంచి 6 గంటల వరకు విద్యుత్తును నిలిపి వేయనున్నట్లు నడికూడ ఏఈ విశ్వ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహక రించాలని కోరారు.

# మృతుని కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



స్టేషన్ ఘనపూర్, మే 17,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ ముక్కెర మహేందర్ తాత ముక్కెర కొమురయ్య ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందారు.ఈ మేరకు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబసభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ స్టేషన్ ఘనపూర్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్,గ్రామ శాఖ అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ రెడ్డి, యువనాయకులు మారబోయిన దశరథం,గుండె రంజిత్, ప్రజాప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పర్వతాల శివాలయంలో పేదల వివాహం



పర్వతగిరి (మే 17 )సూర్యా న్యూస్: పర్వతగిరి మండల కేంద్రంలో పర్వతాల శివాలయం ఆవరణలో నిరుపేద కుటుంబానికి చెందిన చెరువు కొమ్ము తండా వాసులైన ధరావత్ స్రవంతి బద్రుల వివాహాన్ని జరిపినట్లు ఆలయ కమిటీ సభ్యులు సోమేశ్వరరావు మాడుగుల రాజు తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల్లో జరిగే శుభకార్యాలను అతి తక్కువ ఖర్చుతో పర్వతాల శివాలయంలో నిర్వహించుకోవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వధూవరుల తల్లిదండ్రులు తండావాసులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

## అశోక్. ఏ. ఈ.

ఏటూరునాగారం. మే 17. మేజర్ న్యూస్ సూర్య: ఏటూరునాగారం మండలంలో శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ అశోక్ తెలిపారు. మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ మెంటనెన్స్ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు చేపట్టనున్నట్లు ఏఈ అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. మెంటనెన్స్ సమయంలో విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిపివేయడం జరుగుతుందని, విద్యుత్ వినియోగదారులు గమనించి తమకు సహకరించాలని ఆయన కోరారు.

# కాంగ్రెస్ ముఖ్య నాయకుల విస్తృత స్థాయి సమావేశం

## ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అధిక మెజార్టీతో గెలిపించాలి



పరకాల రూరల్ మే 17 మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అధిక మెజార్టీతో గెలిపించాలని నడి కూడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గ్రామాల అధ్యక్ష కార్యదర్శులతో యూత్ నాయకులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యకులు దేవేందర్ గౌడ్ మరియు ప్రధాన కార్యదర్శి మలహాలరావు మాట్లాడుతూ వరంగల్ - ఖమ్మం - నల్గొండ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తీన్మార్ మల్లన్న కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీ ఇవ్వాలని కోరడం జరిగింది. మల్లన్న గెలుపు కోసం యూత్ నాయకులు సైనికులు లాగా పనిచేసి అధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తీన్మార్ మల్లన్న టీం పరకాల నియోజకవర్గ ఇన్చార్జి కొంగర్ల రాజు కుమార్,తీన్మార్ మల్లన్న టీం కోవరాజు సాగర్ పాల్గొని మల్లన్న గారికి నడికుడా మండలంలో అధిక మెజార్టీ ఇవ్వాలని సమావేశంలో కోరడం జరిగింది. ఈ సమావేశంలో మండల సమన్వయ కమిటీ సభ్యులు మరియు 14 గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్ష కార్యదర్శులు యూత్ అధ్యక్ష కార్యదర్శులు ఎన్ ఎస్ యు ఐ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల పనులు త్వరగా పూర్తి చేయాలి

## మండల స్పెషల్ ఆఫీసర్ డిఆర్డిఓ నరేష్



గణపురం మే 17 మేజర్ న్యూస్ సూర్య: వచ్చే జూన్ 5 నాటికి మండలంలోని అన్ని పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పూర్తి చేయాలని మండల స్పెషల్ ఆఫీసర్ డిఆర్డిఓ నరేష్ అన్నారు. శుక్రవారం ఆయన మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు ఏఈ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల ప్రారంభానికి ముందే అన్ని పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పూర్తి కావాలన్నారు. నాణ్యతలో రాజీ పడకుండా పనులను పూర్తి చేయాలన్నారు. అన్ని పాఠశాలలకు 25 శాతం అడ్వాన్స్ పేమెంట్ ఇవ్వడం జరిగిందన్నారు. పాఠశాల హెడ్ మాస్టర్ ఏపీ వో లీడర్ల సహకారంతో పనులను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్, పంచాయతీ కార్యదర్శులు హరిచంద్ర రెడ్డి,విజేందర్, హేమంత్, శ్రీకాంత్ నరేష్ నవీన్ రమేష్ శరత్ రాజు అజయ్, గౌతమి సరిత నాగమణి దివ్య షఫీ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగులో ఉన్న రైతుల సమస్యలు పరిష్కరించాలి

## ఆర్డీవో డిఎస్ వెంకన్న



స్టేషన్ ఘనపూర్, మే 17,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో రెవెన్యూ డివిజనల్ అధికారి డిఎస్ వెంకన్న స్టేషన్ ఘన్పూర్ ,చిల్పూర్ ,జఫర్గడ్ ,పాలకుర్తి, కొడకండ్ల మండలాల తహసీల్దార్లతో శుక్రవారం అత్యవసర సమావేశం ఏర్పా టు చేశారు. ఈ సమావేశంలో ధరణిలో గల పెండింగ్ లో ఉన్న దరఖా స్తులను అలాగే ముఖ్యమంత్రి పేషీ నుంచి వచ్చిన దరఖాస్తులను పరిష్కారం చాలని తెలిపారు. అదేవిధంగా కళ్యాణలక్ష్మి,షాది ముబారక్ దరఖాస్తుల విషయంలో తహసిల్దార్లు చర్చించి వీలైనంత త్వరలో వాటిని పరిష్కరించాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ స్టేషన్ ఘనపూర్ వెంకటే శ్వర్లు, చిల్పూర్ సరస్వతి,జఫర్గఢ్ ఆంజనేయులు,కొడకండ్ల అంజయ్య, పాలకుర్తివెంకటేశం తదితరులు పాల్గొన్నారు.